ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 205 సోమవారం 18 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

## మా జెండాలు వేరైనా అజెండా ఒక్కటే..

# ఎన్డీఏ కూటమిదే విజయం..!







**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి17:** ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో టీడీపీ, జనసేన, బీజేపీ 'ప్రజాగళం' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించాయి. ఈ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు.ఈ ఎన్నికల్లో విజయం సాధించి ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఈ లోక్సభ ఎన్నికల్లో 400 దాటాలి, ఎన్డీఏకు ఓటు వేయాలి అని ప్రధాని మోదీ తెలుగులో ప్రసంగించారు. మనం నెగ్గితేనే వికసిత భారత్తో పాటు, వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. జూన్ 4న ఫలితాలు రాబోయే ఫలితాలలో ఎన్డీఏ కూటమి 400కు పైగా సీట్లు సాధించాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని బొప్పూడిలో నిర్వహిస్తున్న బహిరంగసభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. ఎన్డీయే కూటమి ప్రాంతీయ పార్టీలను కలుపుకుని వెళ్తూ వారి అభివృద్ధిని కోరుకుంటుందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని ప్రధాని మోదీ కితాబిచ్చారు. రాష్ట్రంలో మనం గెలిస్తే డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడి, అప్పుడే వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంది. 'బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుంది. ఏపీలో అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. పీఎం ఆవాస్ యోజన కింద ఏపీలో 10 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చాం. ఈ పల్నాడు జిల్లాలో దాదాపు 5 వేల ఇళ్లు ఇచ్చాం. ఆయుష్మాన్ భారత్ తో ఏపీలో కోటీ 25 లక్షల మందికి లబ్ధి చేకూరింది. జలజీవన్ మిషన్ కింద కోటి ఇళ్లకు నల్లా కనెక్షన్లతో నీరు ఇచ్చాం. రైతుల కోసం ఎన్డీఏ ఎంతగానో కృషిచేస్తోంది. కిసాన్ సమ్మాన్

వివరాలు 2లో

## కేసుల మాఫీ కోసం ప్రత్యేక హొదాను

# బిజెపికి తాకట్టు పెట్టిన జగన్



**ఆంధ్ర ప్రగతి/విశాఖపట్నం/గాజువాక/మార్చి 16:** రాష్ట్ర విభజన తరువాత ఇబ్బందుల పరిష్కారం, నిధుల విడుదల, రాజధాని, పోలవరం నిర్మాణం, ప్రత్యేక హెూ దా సాధన కోసం సీఎం జగన్ ఏనాడూ ప్రయత్నించలేదని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆరోపించారు.శనివారం ఉక్కు నగరంలోని తృష్ణా మైదానంలో నిర్వహించిన 'న్యాయ సాధన సభ'లో ఆమె పాల్గొని ప్రసంగించారు. "ఐదేళ్లుగా సీఎం హెూదాలో ఢిల్లీకి వెళుతున్నారు. వస్తున్నారు. కానీ ఇక్కడ ప్రజల కోసం కేంద్ర పెద్దలను ఏమీ అడగలేదు. కేవలం తనపై ఉన్న కేసుల నుంచి బయటపడడం కోసం, సొంత చిన్నాన్నను చంపి న హంతకులను కాపాడేందుకు వెళుతున్నారు" అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంకా ఏమన్నారంటే.. "విశాఖ ఉక్కు కర్మాగారం ఆంధ్రుల ఊపిరి. 32 మంది ప్రజల బలిదానంతో ఏర్పడిన ఈ కర్మాగారంతో ప్రజలకు భావోద్వేగ బంధం ఉంది. విశాఖ ఉక్కు అం టేనే ఒక ఎమోషనల్. ఒక సెంటిమెంట్. ఉక్కు కర్మాగా రం కోసం ఉద్యమంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. నాడు తెలంగాణలోని వరంగల్‌లో ఉక్కు ఉద్యమానికి సంఘీభావంగా 25 వేల మందితో సభ నిర్వహించారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఇందిరమ్మ నెలకొల్పితే పీవీ నరసింహారావు జాతికి అంకితం చేశారు. అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి ఉక్కు కర్మాగారం కోసం అనేక రకాలుగా సహాయపడడంతోపాటు సొంత గను ల కోసం ప్రయత్నించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చేంత వరకు విశాఖ ఉక్కు లాభాల్లోనే ఉంది. అప్పుల పేరుతో ప్రైవేటీకరణకు తెరతీశారు. సొంత గనులు ఇవ్వడం లేదు. బొగ్గు ఇవ్వడం లేదు. ఇలా చేతులు, కాళ్లు నరికేసి మొండెం మిగిల్చారు"గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను కేవలం రూ.600 కోట్లకు జగన్ అమ్మేశారు. గంగవరం పోర్టును వైఎస్ హయాంలో నిర్మిస్తే, జగన్ అమ్మేశారు. ఇక్కడ ఉన్న జింక్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరించి చివరకు రియల్ ఎస్టేట్‌కు విక్రయించారు. ఉద్యోగాలకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. విశాఖ స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకమని జగన్ ఒక్క తీర్మానం చేసి సరిపెట్టుకున్నారే తప్ప ఎందుకు ఉద్యమించలేదు? ఉక్కు కర్మాగారం అమ్ముతున్న బీజేపీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారు. ఇద్దరు నాయకులూ మోదీ దగ్గర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన ఇటువం టి నాయకులను గెలిపించడం అవసరమా? వైసీపీ ఎమ్మెల్యేలను ఒకచోట నుంచి మరో చోటకు బదిలీ చేశారు. ఒకచోట పనికిరాని వ్యక్తి మరో చోట ఎలా పని కి వస్తాడు? రాష్ట్రంలో లిక్కర్ మాఫియా రాజ్యమేలుతోంది. పదేళ్లలో రాజధాని కట్టలేదు. మద్యం నిషేధిస్తేనే ఈసారి ఓట్లు అడుగుతామని చెప్పిన పెద్దమనిషి...అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం విక్రయిస్తున్నారు. విచిత్రమైన బ్రాండ్‌లతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 15 ఏళ్లు ప్రత్యేక హెూదా కావాలన్న వ్యక్తి(జగన్‌ను ఉద్దేశించి) మాట మార్చారు. ప్రత్యేక హెూదా రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. హెూదాతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన పది రోజుల్లోనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెస్తాం. వైసీపీ, టీడీపీ వద్ద నగదు తీసుకొని ఓటు కాంగ్రెసకు వేయాలి" అని షర్మిల కోరారు.

# రాయలసీమలో రెడ్లు తప్ప మరెవ్వరు గెలవలేరా..?



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి17:** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పూర్తి జాబితాను ప్రకటించారు. 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకేసారి అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థుల కంటే తనే ముందున్నానని చెప్పకనే చెప్పారు.ఇప్పు డీ జాబితాలోని కులాల వర్గీకరణపై సామాజికమాధ్యమాల్లో దుమారం చెలరేగుతోంది. జాబితా ప్రకటించే సందర్భంలో ఏయే వర్గాలకు ఎన్నెన్ని సీట్లు ఇస్తున్నామో చెప్పిన సీఎం జగన్ రెడ్డి సామాజికవర్గానికి ఎన్ని సీట్లు ఇచ్చారో ఎందుకు ప్రకటించలేదని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. తన రాజకీయమంతా తెరిచిన పుస్తకమే అని చెప్పేసే సీఎం... అగ్రవర్ణాలలో ఏయే కులానికి ఎన్నెన్ని సీట్లు ఇచ్చారో కూడా చెప్పేస్తే విమర్శలు తగ్గేవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ సీట్ల కేటాయింపుల్లో రెడ్లకే ఎక్కువ ఇచ్చారన్న విమర్శలు తప్పేవి.ఆంధ్రప్రదేశ్ లో ఆది నుంచి రెడ్లు, కమ్మవాళ్లే పాలకులుగా ఉన్నారు. ఈ రెండు వర్గాలు ఆరు శాతం చొప్పున ఉన్నప్పటికీ అధికారంలో మాత్రం వాళ్లదే పైచేయిగా ఉంది. ఎస్సీలు, బీసీలు, మరో పెద్ద సామాజికవర్గమైన కాపులకు ఏనాడూ అధికారం రాలేదు. ప్రాంతీయ పార్టీలు రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో వచ్చే అవకాశం కూడా లేదు. జనాభా ధామాషా ప్రకారం ఎస్సీలకు ఎక్కువ సీట్లు రావాలి. ఆ తర్వాత కాపులకు దక్కాలి. ఆ పరిస్థితి లేదు. బీసీలందర్నీ ఒకే గాటకట్టి గంపగుత్తగా ఇన్ని సీట్లు ఇచ్చామని చెబుతున్నారే తప్ప అసలింతవరకు ప్రాతినిధ్యం వహించని బీసీ కులాలు కూడా ఉన్నాయనేది నిజం.మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లో 49 మంది రెడ్లు ఉన్నారు. ప్రకటించిన 24 లోక్‌సభ స్థానాల్లో అయిదు చోట్ల రెడ్డి సామాజికవర్గం వారు పోటీ చేస్తున్నారు. అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో సగటున 80%పైగా సీట్లలో రెడ్డి సామాజికవర్గమే పోటీ చేస్తోంది. అనకాపల్లి లోక్‌సభ స్థానానికి మినహా.. మిగిలిన అన్ని స్థానాలకూ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. బీసీ 48, మహిళలకు 19 సీట్లను కేటాయించామని, 2019 ఎన్నికలనాటితో పోలిస్తే బీసీలకు 7, మహిళలకు 4 చోట్ల అదనంగా సీట్లు ఇచ్చామని ధర్మాన ప్రసాదరావు చెప్పారు. లోక్‌సభ స్థానాల్లో బీసీలకు 11, మహిళలకు 5 సీట్లు కేటాయించారు.ఎస్సీలకు, ఎస్టీలకు రిజర్వుడు స్థానాలు మినహా ఒక్కటీ అదనంగా ఇవ్వలేదు. 25 మంది సిట్టింగ్‌లకు సీట్లు నిరాకరించారు.

వివరాలు 2లో

# ఏపీలో నేటి నుంచి నెలరోజుల వరకు ఒంటిపూట బడులు



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి17:** ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం నుంచి ఒంటిపూట బడులు మొదలుకానున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటో తరగతి నుంచి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఒక్కపూట తరగతులను నిర్వహించనున్నారు.ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సి పల్, మోడల్‌స్కూల్స్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, గుర్తింపు పొందిన అన్‌ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్‌మెంట్‌లలో ఒంటి పూట బడులు పక్కాగా అమలు కావాల్సిందేనని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.ఈనెల 18వ తేదీ నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు వర్తిస్తాయని తెలిపారు. అయితే పదో తరగతి పరీక్ష కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో పరీక్షలు జరిగే ఏడు రోజులపాటు 1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం 18 మార్చి 2024

# మా జెండాలు వేరైనా అజెండా ఒక్కటే.. ఎన్డీఏ కూటమిదే విజయం..!

(మొదటి పేజీ తరువాయి)



నిధితో పల్నాడు జిల్లా వారికి రూ. 700 కోట్లు ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్ను ఎడ్యుకేషన్ హబ్గా మార్చాం. విశాఖలో ఐఐఎం, ఐఐపీఈ ఏర్పాటు చేశాం. తిరుపతిలో ఐఐటీ, ఐసర్ నిర్మించాం. మంగళగిరిలో ఎయిమ్స్, విజయనగరంలో ట్రైబల్ యూనివర్సిటీ లాంటి ఎన్నో ఏర్పాటు చేశాం. ఎన్డీఏలోని ప్రతి ఒక్కరూ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంటారు. ప్రధాని నరేంద్ర మోదీ.. తెలుగు వారిని గౌరవించుకున్న ఎన్డీఏ ప్రభుత్వం ఏపీలో నీలి విప్లవానికి ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని.. యువతకు, మహిళలకు ఉద్యోగాలతో పాటు కొత్త అవకాశాల కల్పనకు ప్లాన్ చేస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఇండియా (కాంగ్రెస్) కూటమిలోని పార్టీలు విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తాయని, వారికి ఏకాభిప్రాయం ఉండదని మోదీ సెటైర్లు వేశారు. ఓ రాష్ట్రంలో కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలు పోటీ పడతాయి. కేంద్రంలో వాళ్లు కలిసిపోయామని చెప్పడం ప్రజలు గుర్తించాలని మోదీ కోరారు. దివంగత నేత, మహానటుడు నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా రూ.100 వెండి నాణెం విడుదల చేశామన్నారు. వెండితెరపై రాముడు, కృష్ణుడిగా ఎన్టీలు పోసించిన పాత్రలు అజరామరం అన్నారు. మరో తెలుగు బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు 'భారత రత్న' తమ ప్రభుత్వం గౌరవించుకుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తుచేశారు.రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో ఎన్ డి ఏ కూటమి విజయం సాధిస్తుందని టీడీపీ జాతీయ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చిలకలూరి పేట



లోని బొప్పూడి వద్ద నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలోజరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ..కూటమికి మోదీ అండ ఉందన్నారు. మూడు పార్టీల జెండాలు వేరైనా ఎజెండా ఒక్కటే..ప్రజాసంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ మా ఎజెండా అన్నారు చంద్రబాబు. ప్రజల ఆకాంక్షల కోసమే మేం పనిచేస్తామన్నారు చంద్రబాబు.రాబో యే ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు చంద్రబాబు. 2014 తర్వాత సవాళ్లను, సమస్యలను అధిగమించి నవ్యాంధ్ర స్థాపన కోసం ముందుకు సాగామన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కేంద్రంలోని ప్రధాని మోదీ సహకారంతో 11 జాతీయ విద్యాసంస్థలను రాష్ట్రంలో నెలకొల్పామన్నారు. మోదీ చేతుల మీదుగా ఏపీ రాజధాని అమరాతి నిర్మాణంలో శ్రీకారం చుట్టామన్నారు. అమరావతి పూర్తయి ఉంటే దేశంలోనే బ్రహ్మాండమైన నగరంగా ఉండేదన్నారు. మూడు ముక్కలాటతో అమరావతిని నాశనం చేసి .. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు చంద్రబాబు. పోలవరం ప్రాజెక్టును మా హయాంలో 72 శాతం పూర్తి చేస్తే.. జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టను గోదావరిలోకలిపిందన్నారు. వైసీపీ పాలనలో అన్ని ప్రాజెక్టులు నష్టపోయాయన్నారు. సహజ వనరులను దోచుకున్నారని అరోపించారు చంద్రబాబు. సాండ్, లాండ్, వైన్, మైన్స్ అన్నింట్లోనే వేల కోట్ల రూపాయలు దోపిడీ చేశారన్నారు చంద్రబాబు. ఓటేసిన ప్రజలను పన్నుల భారంతో కాటేశారు.పెట్టుబడులు రాకుండా చేశారు..ఐదేళ్లో రోడ్లు లేవు.. ప్రాజెక్టులు లేవు.. పరిశ్రమలు లేవు..ఉద్యోగాలు లేవు.. ఉపాధి లేదు ప్రజాజీవితంలో ఆనందం కూడా లేకుండా చేశారని చంద్రబాబు విమర్శించారు. ఈ సభలో ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు చంద్రబాబు. మోదీ అంటే ఒక వ్యక్తి కాదు.. భారత దేశాన్ని విశ్వ గురువుగా మారుస్తున్న ఒక శక్తి అన్నారు చంద్రబాబు. మోదీ అంటే సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణ అని అన్నారు. ప్రపంచం మెచ్చిన గొప్ప నాయకుడు మోదీ అన్నారు. నోట్ల రద్దు వంటి సంస్కరణలతో దేశ ముఖచిత్రాన్ని మారుస్తున్నారని చంద్రబాబు చెప్పారు. ప్రజాసంక్షేమానికి కొత్త నిర్వచనం చెప్పిన వ్యక్తి మోదీ అన్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...అభివృద్ధిలేక అప్పులతో నలిగిపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ప్రధాని నరేంద్ర మోడీ రాక బలాన్నిచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. ఎన్డీయే పునర్ కలయిక ఐదు కోట్ల మందికి ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. మూడోసారి ప్రధానమంత్రి అయి హ్యాట్రిక్ కొట్టబోతున్న మోడీకి ఏపీ ప్రజల తరఫున ఘన స్వాగతం తెలుపుతున్నారని పెర్కొన్నారు.2014లో తిరుపతి వేంకటేశ్వరస్వామి సాక్షిగా ప్రారంభమైన పొత్తు.. ఇప్పుడు బెజవాడ దుర్గమ్మ సాక్షిగా కొత్త రూపు తీసుకోబోతోందని పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. అమరావతికి అండగా ఉంటానని చెప్పేందుకే ప్రధాని మోడీ వచ్చారని, అమరావతి దేదీప్యమానంగా వెలగబోతోందని పవన్ కళ్యాణ్ అన్నారు. ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక సారా వ్యాపారిగా మారారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు.అయోధ్యలో రామాలయం కట్టిన మోడీకి.. రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసిన చిటికనవేలంత రావణాసురుడిని తీసేయటం కష్టం కాదని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు అండ చూసుకుని ఏదైనా చేయగలనని జగన్ రెడ్డి విర్రవీగుతున్నారని ధ్వజమెత్తారు. గుజరాత్లోని ద్వారక నుంచి వచ్చిన మోడీ.. ఎన్నికల కురుక్షేత్రంలో పాంచజన్యం పూరిస్తారన్నారు.దేశమంతా డిజిటల్ ట్రాన్సక్షన్ చేస్తుంటే.. ఏపీలోని మద్యం షాపుల్లో మాత్రమే నగదు చలామణి చేసి దోచుకుంటున్నారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని మండిపడ్డారు. పారిశ్రామిక ప్రగతి 2019లో 10.24 శాతం ఉండగా, ఈరోజు -3 శాతానికి దిగజారిపోయిందని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఏపీలో రామరాజ్యం స్థాపన జరుగబోతోందని.. ధర్మానిదే విజయం-పొత్తుదే గెలుపు-కూటమిదే పీఠం అని పవన్ కళ్యాణ్ మరోసారి స్పష్టం చేశారు.

# చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం భారీ బహిరంగ సభకు పరిశీలకునిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి

**- రెండు రోజుల ముందు పరిశీలకుడిగా నంద్యాల నుండి బయలుదేరిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:** నంద్యాల జిల్లా నుండి పెద్ద ఎత్తున నేడు చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.ఐ.సి. మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు ఆయన అనుచరులు, స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నేడు



చిలకలూరిపేట నియోజకవర్గం లో జరిగిన ప్రజాగళం భారీ బహిరంగసభకు లక్షల మంది హాజరయ్యారు. ఆదివారం చిలకలూరిపేట మండలం బొప్పూడి లో జరిగిన సభకు నంద్యాల నియోజకవర్గ నుంచి తెలుగుదేశం, బిజెపి మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు అరాచక పాలన నుంచి విముక్తి పొందే రోజులు దగ్గరలోనే ఉన్నాయని భారతీయ జనతా పార్టీ,తెలుగు దేశం పార్టీ, జనసేన ప్రభుత్వాన్ని 2024లో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి , జనసేన నాయకులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో వెలవెలబోయిన మూడు పార్టీల సభ : పేర్ని నాని

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి17:** ఏపీలోని చిలకలూరిపేటలో మూడు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి బహిరంగ సభ వెలవెలబోయిందని వైసీపీ నాయకుడు పేర్ని నాని విమర్శించారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్ల కిందట నరేంద్ర మోదీని ఉగ్రవాదిలాంటి వారు అన్న చంద్రబాబు ఐదేళ్లు తిరిగేసరికి విశ్వగురువులా ఎలా కనిపించారని ఎద్దేవాచేశారు.ఎన్డీయేకు ఓటు వేస్తే ఏం చేస్తారో సభలో నేతలు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముగ్గురు కలిసి ప్రత్యేక హెూదా ఇస్తారా, లేదా అని ఎందుకు ప్రశ్నించలేదని మండిపడ్డారు. అమరావతి స్కామ్పై దర్యాప్తు ఎంతవరకు వచ్చిందో మోదీ ఎందుకు చెప్పలేదని అన్నారు. రాష్ట్రం విభజన హామీల చట్టం ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. వైసీపీ,కాంగ్రెస్ రెండు ఒకటే అని మోదీ వ్యాఖ్యని ంచడాన్ని ఏపీ ప్రజలు ఎవరూ నమ్మరని పేర్కొన్నారు. చంద్రబాబుతో జాగ్రత్తగా ఉండాలని మోదీకి సూచించారు. ఎన్టీఆర్కు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 2014లో కూటమిగా అధికారంలో వచ్చిన తరువాత రాష్ట్రానికి ఏం మేలు చేశారని ఆరోపించారు. పొత్తులు అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదని విమర్శించారు. జగన్ ప్రభుత్వం పారదర్శకంగా పాలన అందించారని కొనియాడారు.



# ఏపీలో గ్రూప్-1 ప్రిలిమ్స్లో కాపీ చేస్తూ పట్టుబడ్డ అభ్యర్థి.. పోలీసులకు అప్పగింత

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి17:** ఏపీలో ఆదివారం ఏపీపీఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా ప్రారంభమైంది. అయితే ఒంగోలు క్విస్ ఇంజినీర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఓ అభ్యర్థి పరీక్ష కేంద్రంలోకి సెల్ఫోన్తో ప్రవేశించి సెల్ఫోన్ ద్వారా కాపీ కొడుతూ ఇన్విజిలేటర్కు రెడ్హ్యాండేడ్గా పట్టుబడ్డాడు. అనంతం ఆ నిందితుడిని కళాశాల సిబ్బంది పోలీసులకు అప్పగించారు.రాష్ట్రవ్యాప్తంగా 301 పరీక్ష కేంద్రాల్లో 1,48,881 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పేపర్-2 పరీక్షను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ క్రమంలో పరీక్ష కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించామని జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్రెడ్డి వెల్లడించారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ప్రతి జిల్లాకు ఒక ఐఏఎస్ అధికారిని ఇన్చార్జిగా నియమించామని తెలిపారు. పరీక్ష అనంతరం ఆన్సర్ షీట్లు, ఇతర సామగ్రిని కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్లకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.





# రాయలసీమలో రెడ్లు తప్ప మరెవ్వరు గెలవలేరా..?

(మొదటి పేజీ తరువాయి)

15 మందిని బదిలీచేశారు. ఆరుగురు సిట్టింగుల స్థానంలో వారసులకు అవకాశమిచ్చారు. ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను లోక్సభ స్థానాల నుంచి పోటీ చేయించనున్నారు. తొలిసారి అసెంబ్లీకి పోటీచేసే అవకాశం 46 మందికి దక్కింది. రాయలసీమ జిల్లాల్లో రెడ్డి సామాజికవర్గానిదే పైచేయి అని మరోసారి తేలిపోయింది. తరతరాలుగా ఆ వర్గం వారే ఆ ప్రాంతంలో ఆధిపత్యం చెలాయిస్తున్నారు. ఇప్పుడూ అదే జరిగింది. ఎక్కువ సీట్లను రెడ్లే సంపాయించగలిగారు. ఉమ్మడి కడప జిల్లాలో జనరల్ సీట్లు 8 ఉంటే.. అందులో 7 చోట్ల రెడ్డి సామాజికవర్గమే పోటీ చేస్తోంది. అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలు ఉంటే అందులో 12 జనరల్. ఇందులో 8 సీట్లు రెడ్లకు ఇచ్చారు. మరో రెండు చోట్ల సీట్లు సంపాయించిన అభ్యర్థులు బీసీలే అయినా భర్తలు మాత్రం రెడ్డి సామాజికవర్గం వారే. ఆ మహిళల ఇద్దరికీ బీసీల కోటాలో ఇచ్చారు. మొత్తంగా 12 జనరల్ స్థానాల్లో 10 సీట్లు అంటే 83% రెడ్లే. ఉమ్మడి కర్నూలులో 12 జనరల్ సీట్లలో 9 చోట్ల, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 11 జనరల్ సీట్లలో 8 చోట్ల రెడ్డి సామాజికవర్గం వారే బరిలో ఉన్నారు. ముస్లింల తర్వాత సంఖ్యాపరంగా ఎక్కువగా ఉండే బలిజలకు మొండి చేయే మిగిలింది. మొత్తంగా 50శాతం సీట్లలో మార్పులు చేశామన్నారు సీఎం జగన్. ఈ మార్పుల్లో 90 శాతానికి పైగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీల సీట్లలో చేసినవే అనే విమర్శలు ఉన్నాయి. ఇంతకు ముందు ఎన్నికల్లో తాము ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గం నుంచి సమన్వయకర్తల పేరుతో మరో నియోజకవర్గానికి పంపింది. శాసనసభకు పోటీ చేసే అభ్యర్థుల్లో 53% మంది 46 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు వారున్నారు. అసెంబ్లీ అభ్యర్థుల్లో పట్టభద్రులు, ఆపై విద్యార్హతలున్న వారు 75% మంది ఉన్నారు. గత ఎన్నికల్లో లోక్సభకు పోటీచేసిన వారిలో 18 మందిని వైసీపీ మార్చింది. 2019 ఎన్నికల్లో మొత్తం 22 మంది ఎంపీలు గెలుపొందగా వారిలో ఏడుగురికి మాత్రమే మళ్లీ టికెట్లు దక్కాయి.

# ఏప్రిల్ 5 నుంచి 13 వరకు శ్రీకోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాలు



**ఆంధ్ర ప్రగతి/తిరుపతిమార్చి17:** ఏపీలోని తిరుపతి శ్రీకోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 5 నుంచి 13 వరకు వైభవంగా జరుగనున్నట్లు ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఈ మేరకు ఏప్రిల్ 3న కోయిల్ అళ్వార్ తిరుమంజనం, ఏప్రిల్ 4న బ్రహ్మోత్సవాలకు అంకురార్పన నిర్వహిస్తారు. వాహన సేవలు ప్రతి రోజు ఉదయం 7 నుంచి 8.30 గంటలకు వరకు, రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహన సేవల వివరాలు..**

- ఈ నెల 5న ఉదయం -ధ్వజరోహణం, రాత్రి పెద్దశేష వాహనంద,- ఈ నెల 6న ఉదయం - చిన్న శేషవాహనం, రాత్రి- హంసవాహనం,- ఈనెల 7న ఉదయం - సింహావాహనం, రాత్రి- ముత్యాల పందిరి వాహనం,- ఈ నెల 8న ఉదయం - కల్పవృక్ష వాహనం, రాత్రి- సర్వ భూపాల వాహనం,- ఈ నెల 9న ఉదయం - పల్లకీ ఉత్సవం, రాత్రి- గరుడ వాహనం,- ఈ నెల 10న ఉదయం - హనుమంత వాహనం, రాత్రి- గజవాహనం,- ఈ నెల 11న ఉదయం - సూర్యప్రభ వాహనం- రాత్రి- చంద్రప్రభ వాహనం,- ఈ నెల 12న ఉదయం - రథోత్సం, రాత్రి అశ్వవాహనం, - ఈ నెల 13న ఉదయం - చక్రస్నానం - రాత్రి ధ్వజావరోహణం..

# పల్నాడు జిల్లాలో బస్సు బోల్తా ..40 మందికి తీవ్రగాయాలు

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి17:** : ఏపీలో ఆదివారం బస్సు బోల్తా పడి 40 మందికి తీవ్రగాయాలయ్యాయి. పుట్టు వెంట్రుకల మొక్కును తీర్చుకునేందుకు బాపట్ల జిల్లా తాళ్లూరు మండలం బొద్దికూరపాడు, దర్శి మండలం కొర్లమడుగు గ్రామాలకు చెందిన 60 మంది ప్రైవేట్ బస్సులో కోటప్పకొండకు బయలు దేరారు.అద్దంకి మండలం తిమ్మాయపాలెం వద్ద బస్సు కట్టర్ విరిగిపోవడంతో రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 40 మందికి తీవ్రగాయాలు కావడంతో వారిని ప్రైవేట్ వాహనాల్లో అద్దంకి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరికొందరిని ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందజేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.



# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయండి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రగతి/సంద్యాల, మార్చి 17:** భారత ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు రిటర్నింగ్ అధికారులను, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లను ఆదేశించారు.ఆదివారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుపై జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు, డిఆర్ఓ ఎ. పద్మజ తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలును పటిష్టంగా అమలు చేయాలని.... ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సీవిజిల్ యాప్ కు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని మరింత బలోపేతం చేసి యాప్ నుంచి వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాలలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాని కలెక్టర్ ఆదేశించారు. ఎంసిసి, ఎఫ్.ఎస్.టీ టీమ్ లు పర్యటించేందుకు సోమవారం ఉదయంలోగా వాహనాలను అందుబాటులో ఉంచాలని డిటిఏను ఆదేశించారు. ఎఫ్.ఎస్.టీ టీమ్ లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై 100 శాతం పూర్తిస్థాయి దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, సచివాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు, ఫోటోలను, ఇతర క్యాలెండర్లు, జెండాలను, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో, రోడ్డు కిరువైపులా, ముఖ్య కూడలి ప్రాంతాల్లోని అన్ని హోర్డింగులను రిటర్నింగ్ అధికారులు, సంబంధిత ఏఆర్వోలు, ఎంపిడిఓలతో మాట్లాడి తక్షణమే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎస్పీడీసీఎల్, ఎగ్జిక్యూటివ్ ఆన్ గోయింగ్ వర్కులు మినహా కొత్త పనులు ఏవి చేపట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల జాబితాను సోమవారం సాయంత్రంలోగా అందజేయాలన్నారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్లను, పోస్టర్లు, కటౌట్లను తక్షణమే తొలగించాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్ప నుండి 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లోను మరియు 48 గంటల్లో ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లోనూ అనుమతి లేకుండా ఉన్న రాజకీయ ప్రకటనలను తొలగించాల్సి ఉందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఈ నియమ నిబంధనలను పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని జిల్లాలకు సంబందించి జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికలు ఇప్పటి వరకూ తమకు అందకపోవడం వల్ల రాష్ట్ర ఎన్నికల నిర్వహణ ప్రణాళికను సమగ్ర స్థాయిలో రూపొందించలేక పోయామనే విషయాన్ని సంబందిత జిల్లాల ఎన్నికల అధికారులు గుర్తించాలన్నారు. ఈ విషయంలో ఇంక ఏమాత్రము ఆలస్యం చేయకుండా నేటి సాయంత్రం లోపు తమ కార్యాలయానికి జిల్లా ఎన్నికల నిర్వహణా ప్రణాళికలను పంపాలని ఆదేశించారు. సి-విజిల్లో అందే ఫిర్యాదులపై 100 నిమిషాల్లోపు, ఎన్నికల సంఘం నుండి అందే ఫిర్యాదులపై అదే రోజు, మీడియాలో ప్రచురితమయ్యే ఫిర్యాదులపై, ఇతర ఫిర్యాదులపై 24 గంటల్లో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సెక్టోరల్ అధికారులకు మెజిస్టీరియల్ అధికారులు ఇచ్చే ప్రతిపాదనలను వెంటనే హోమ్ శాఖకు పంపాలని సూచించారు.

## ఎన్ఎండి ఫరూక్‌ని కలిసిన కానాల ప్రజలు





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:**నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ఖలీల్ టాకీస్) నందు కానాల గ్రామస్తులు పిట్టల మదర్సా, బాల మదిలేటి, చాబోలు ఇలియాస్, మాజీ సర్పంచ్ పిడి హుస్సేన్ మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఫరూక్ కి కానాలలో ఉన్న సమస్యలను తెలియజేయడం జరిగిందన్నారు.ఫరూక్ మాట్లాడుతూ.. గతంలో కానాలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని , రోడ్లు , కాలువలు , వీధి దీపాలు, మంచినీటి సమస్య ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, కానీఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అనే మాటనే మరిచి పోయిందని అన్నారు. వైసీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. 2024 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కానాలకు పూర్వ వైభవం తీసుకుని వస్తావని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానాల ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ఎండి ఫరూక్‌ని కలిసిన బాపూజీ నగర్ గ్రామస్తులు





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్ మార్చి 17:**నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాపూజీ నగర్ గ్రామస్తులు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఫరూక్ కు బాపూజీ నగర్ లో ఉన్న సమస్యలను తెలియజేయడం జరిగింది. రోడ్ల సమస్య , కాలువల సమస్య , అదేవిధంగా స్మశాన వాటిక లేదని ఫరూక్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. దీనికి స్పందించిన ఫరూక్ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాపూజీ నగర్ లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

## మహానందీశ్వరుని సేవలో ప్రముఖులు పూజలు

**ఆంధ్ర ప్రగతి/మహానంది మార్చి 17:**మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దేవాదాయ శాఖ మాజీ కమిషనర్ సుందర్ కుమార్ ఐఏఎస్ కుటుంబ సభ్యులతో,కర్నూలు జిల్లా అడిషనల్ జడ్జి శ్రీనివాస కుమార్ కుటుంబ సభ్యులతో ఆదివారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వీరిని శేష వస్త్రాలతో ఆలయ ఏఈఓ వెంకటేశ్వర్లు సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ కాత్యాయని మెడికల్స్

**- ఆధ్వర్యంలో పోలీసులకు కూలింగ్ గ్లాసులు, టోపీల పంపిణీ**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:**సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, కాత్యాయని మెడికల్స్ సహకారంతో నంద్యాల ఒన్ టౌన్ పోలీసులకు రూ. 15 వేల విలువైన కూలింగ్ గ్లాసులు, టోపీలను ఒన్ టౌన్ పోలీసులకు పంపిణీ చేశామని సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రెంటాల మారుతి కుమార్ తెలిపారు. కూలింగ్ గ్లాసులు టోపీలు కావాలని వన్ టౌన్ పోలీసులు సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎండి మారుతి కుమార్ ను సంప్రదించగా రూ. 15 వేలు విలువైన 13 మందికి అందజేశారు. ఈ సందర్భంగా రెంటాల మారుతీ కుమార్ మాట్లాడుతూ.. పోలీసుల విధులు చాలా కష్టతరంగా ఉంటాయని, వేసవిలో నిరంతరం ఎండ వేడిమికి ఇబ్బంది పడతారని అన్నారు. పోలీసులకు ఎండ నుండి రక్షణ కోసం కూలింగ్ గ్లాసులు, టోపీలను అందించామని తెలిపారు. టోపీలు కూలింగ్ గ్లాసులు అందుకున్న పోలీసులు సెవెన్ హిల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రెంటాల మారుతి కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# 41 వార్డ్ నుంచి మహిళలు టిడిపిలో చేరిక

**- నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:**నంద్యాల పట్టణంలోని 41 వార్డ్ నుంచి స్వయం ఉపాధి చేసుకునే మహిళలు పద్మావతి, అరుణ, నాగేంద్రమ్మ , కుమారి, సుజాత, అరుణాదేవి , పార్వతి, నాగలక్ష్మి తోపాటు తదితరులు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో పట్ల ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ స్వయం ఉపాధి చేసుకునే మహిళలు ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ మహిళల కోసం ప్రత్యేకమైన పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వయం ఉపాధి చేసుకునే చిన్న మధ్య తరగతి వ్యాపారస్తులకు రాయితీలు బ్యాంకు రుణాలు ఇప్పించే విధంగా చేస్తామన్నారు. ఈ వైఎస్ఆర్సిపి పాలన అంతముందడానికి కేవలం కొద్ది రోజులు మాత్రమే ఉందన్నారు టిడిపి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న అన్ని పథకాలను అమలు చేస్తామని తెలియజేశారు. నంద్యాలను అభివృద్ధిపదంగా వ్యాపార పరంగా అభివృద్ధి చేయడం నా వంతు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జైనబి , సూలం శ్రీనివాసులు , భరత్ , కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి: మహానంది ఎస్సై నాగేంద్ర

**ఆంధ్ర ప్రగతి/మహానంది మార్చి 15:** నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి అని మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ ఆదివారం పిలుపునిచ్చారు. ఎన్నికల అధికారులు మరియు నంద్యాల ఎస్పీ, డిఎస్పి ఆదేశాల మేరకు మండలంలోని బుక్కాపురం, తిమ్మాపురం గ్రామాల్లో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని అతిక్రమించి ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అందరూ సహకరించాలని గ్రామస్తులను కోరారు. ఓటర్లను ప్రభావితం చేయడంతో పాటు బెదిరించడం ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని పరిష్కారం కాని వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లోని ప్రజలు సోదర భావంతో ఉండాలని ఎన్నికల సందర్భంగా కక్షలకు కార్పాన్యాలకు పోవద్దని సూచించారు. ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను కేంద్ర బలగాలు అండగా ఉంటాయన్నారు ఈ కవాతులో కానిస్టేబుల్ చంద్రశేఖర్ మరియు పలువురు బి ఎస్ ఎఫ్ ఎస్ఐలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం

**- రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:**రాష్ట్రవ్యాప్తంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదని రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు పేర్కొన్నారు నంద్యాల జిల్లా స్థాయి జర్నలిస్టుల సంఘం సమావేశం పట్టణంలోని ఆల్ మదాద్ ఫౌండేషన్ కార్యాలయం నందు ఆదివారం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు రాష్ట్ర కమిటీ సభ్యులు గోరంట్ల పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు అదేవిధంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు పెన్షన్ వారి పిల్లలకు విద్యాసంస్థల్లో




రాయితీ కోసం ప్రభుత్వం పై గత కొన్ని సంవత్సరాలుగా ఒత్తిడి తీసుకొని వస్తున్నట్లు పేర్కొన్నారు జర్నలిస్టులపై దాడులు నియంత్రించడానికి ప్రత్యేక చట్టం తీసుకుని రావాలని కోరారు. నంద్యాల నియోజకవర్గ బు నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా కాకర్ల శివ ప్రధాన కార్యదర్శిగా జగన్మోహన్ కోశాధికారిగా జాషువా ఉపాధ్యక్షులుగా సాక్షి గిరి ప్రకాష్ సుబ్బరాయుడు మస్తాను సహాయ కార్యదర్శిగా అబ్దుల్ ఇక్బాల్ రాజు నాగరాజు పవన్ లను ఎన్నుకున్నారు . కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మౌలాలి నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య కర్నూలు జిల్లా కన్వీనర్ నాగేంద్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులు గౌరవ సలహాదారు శ్రీనివాసులు. ఆళ్లగడ్డ బనగానపల్లి డోన్ ఆత్మకూర్ పాణ్యం నుంచి పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సిఎఎ రద్దయ్యే వరకూ పోరాటం

**- సిపిఐ (యం యల్)లిబరేషన్ పార్టీ**
**ఉమ్మడి కర్నూల్ జిల్లా నాయకుడు పి గోవింద్**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:** పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) నిబంధనల నోటిఫికేషన్‌ను సిపిఐ(యం యల్ ) లిబరేషన్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు సిపిఐ (యం యల్)లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నంద్యాల పట్టణం లో రవిరాజ్ ఆధ్వర్యంలో సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ లో చేరారు అనంతరం ఉమ్మడి కర్నూల్ జిల్లా నాయకులు గోవిందు మాటల్లాడుతూ పౌరసత్వాన్ని మతపరమైన గుర్తింపుతో ముడిపెట్టడం ద్వారా రాజ్యాంగంలో పొందుపరచిన పౌరసత్వం యొక్క లౌకిక సూత్రాన్ని సిఎఎ ఉల్లంఘిస్తుంది.చట్టం కింద నోటిఫై చేసిన నియమాలు.. పొరుగు దేశాల నుండి వచ్చే ముస్లింల పట్ల కూడా ఈ వివక్షాపూరిత విధానాన్ని అమలు చేసేలా ఉన్నాయి. ముఖ్యంగా ముస్లిం మూలాలు ఉన్న పౌరుల్ని కూడా లక్ష్యంగా చేసుకుంటారనే భయాందోళనలను పెంచుతోంది. తమ రాష్ట్రంలో పౌరసత్వం కోసం వ్యక్తులను గుర్తించే, నమోదు చేసుకునే ప్రక్రియ నుండి రాష్ట్ర ప్రభుత్వాల్ని మినహాయించే విధంగా ఈ నిబంధనలు రూపొందించద్దాయి. సిఎఎని వ్యతిరేకించిన రాష్ట్ర ప్రభుత్వాలను మినహాయించడానికే ఈ నిబంధనలు




రూపొందించబడ్డాయని స్పష్టమౌతోంది.సిఎఎను ఆమోదించిన నాలుగేళ్ల తర్వాత, లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందు ఈ చట్టం నిబంధనల నోటిఫికేషన్ వెలువడటం అంటే, తమ ప్రయోజనాల కోసం సిఎఎ అమలును ఉపయోగించాలని బిజెపి కోరుకుంటుందని స్పష్టమౌతోంది. సిఎఎ అమలును, ఈ హానికరమైన ఈ చట్టాన్ని రద్దు చేసే వరకూ పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు.కాగా, ఈ చట్టాన్ని అమలు చేయబోదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఢిల్లీ రాష్ట్రాలు కూడా సిఎఎను తీవ్రంగా వ్యతిరేకించాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో వైసిపిని విడి 100 కుటుంబాలు టిడిపిలో చేరిక

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:**నంద్యాల పట్టణంలోని 38 వార్డు వైయస్ నగర్ తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు డేరాకుల వెంకటేశ్వర్లు , సంపంగి జంబులయ్య , సంపంగి చిన్న జమ్ములయ , శ్రీకాంతు , శివ , నాగరాజు , సుబ్బ రాయుడు , వెంకటేశ్వరి , మహబూబ్ బాషా , నాగమణి , దిలీప్ భాషా తో పాటు 100 కుటుంబాలు నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక వారికి ఫిరోజ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పైన ప్రజలు విసుగు చెందారని వైయస్ నగర్ లో సగం రోడ్లు సగం కాలువలు వేసే ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మరికొందరికి ఇల్లు లేనివారికి ఇల్లు ఇవ్వకుండా, ఇల్లు కట్టుకున్న వారికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు సందులలో వీధి దీపాలు కూడా లేకుండా చేసిన ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వమని కాబట్టి





ప్రజలంతా గమనించి తెలుగుదేశానికి ఓటు వేసి చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకొని నంద్యాలలో ఫరూక్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే వైయస్ నగర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దామని మీకు కావాల్సిన సదుపాయాలన్నీ రోడ్లు , కాలువలు , విద్యుత్ దీపాలు , నీటి కుళాయిలు మొదలైనటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో వడ్డే నాగేంద్ర , ఇమామ్ హుస్సేన్ , తాటికొండ మహేష్ బాబు , మునగాల రమేష్ రెడ్డి , విజయ్ , జనసేన నాయకులు శంకర్‌లు పాల్గొన్నారు.

## జిల్లాలోని 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:**నేటి నుంచి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న సందర్భంగా నంద్యాల జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టదిట్టమైన భద్రతా ఏర్పాట్లును పోలీసు అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో 134 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు అదికారులు వారి సిబ్బందిచే పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది.కావున ప్రజలు ఎవ్వరూ పరీక్షకేంద్రాని 100 మీటర్ల దూరంలో గుమికుడి ఉండరాదు.పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్ష కేంద్రం వెలుపలనే పోలీస్ వారు తనిఖీ చేసి (ప్రిస్కింగ్) లోపలికి అనుమతించడం జరుగుతుంది.పరీక్షా కేంద్రానికి దగ్గరలో ఎటువంటి జిరాక్స్ సెంటర్స్ తెరవడానికి అనుమతి లేదు.



## ఏప్రిల్ 15 వరకు ఓటు నమోదు చేసుకునేందుకు ఛాన్స్

**- అర్హత కలిగిన యువత వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అవకాశం - ఫామ్-8ను నింపి ఆన్‌లైన్‌లో కూడా సమర్పించే ఛాన్స్ - మార్పులు చేర్పులకూ అవకాశం కల్పించిన ఎలక్షన్ కమిషన్**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:** లోక్‌సభ ఎన్నికలు, ఏపీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో 18 ఏళ్లు నిండిన అర్హతగల యువకులు ఏప్రిల్ 15 వరకు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిబ్రవరి నెలలో విడుదల చేసిన జాబితాలో పేరు లేనివారు దరఖాస్తు చేసేందుకు ఎలక్షన్ కమిషన్ అవకాశం ఇచ్చింది. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు కూడా ఓటు నమోదు చేసుకోవచ్చని సూచిస్తోంది. కొత్తగా ఓటు నమోదు కోసం ఫారం-8 అప్లికేషన్‌ను ఆన్‌లైన్‌లో లేదా నియోజకవర్గ ఎన్నికల అధికారికి అందజేయవచ్చు. ఎన్నికల సహాయ అధికారి, పోలింగ్ కేంద్రం అధికారికి కూడా ప్రత్యక్షంగా దరఖాస్తును అందజేయవచ్చు. వివరాలను కూడా మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది.కాగా ఓటు నమోదు ప్రక్రియ ప్రతి సంవత్సరం కొనసాగుతూ ఉంటుంది. జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెల 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేందుకు ఎలక్షన్ కమిషన్ అవకాశం ఇస్తోంది. https://nvsp.in, https://ceotelangana.nic.in వెబ్‌సైట్లపై ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చు.

## జిల్లాలోని గ్రూప్-1 వ్రాత పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 17:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహించే గ్రూప్-1 వ్రాత పరీక్ష సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా బందోబస్తు జిల్లా ఎస్పీ కే రవి రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నంద్యాల పట్టణంలోని నేషనల్ డిగ్రీ కాలేజ్, రామకృష్ణ పీజీ కాలేజ్, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మొదలగు పరీక్ష కేంద్రాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గ్రూప్-1 వ్రాత పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని,బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బంది, అభ్యర్థులు సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా తనిఖీలు నిర్వహించడం జరిగిందనీ,పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసి వేయించామని,పరీక్ష పూర్తయ్యేవరకు అధికారులు, సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## మోదీని టెర్రరిస్ట్ అన్న బాబు ఇప్పుడు.. : అంబటి రాంబాబు ఫైర్

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి17:** టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిపై రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రధాని మోదీని చంద్రబాబు టెరర్రిస్ట్ అని అన్నారు. ఇప్పుడు వెళ్లి మళ్లీ ఆయనే మోదీ కాళు పట్టుకున్నాడు' అని ఎక్స్ (మాజీ ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు. అందితే జుట్టు.. అందకపోతే కాళ్లు ఇది టీడీపీ అధినేత చంద్రబాబు నైజం అర్థమైందా ? అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు మే 13న ఎన్నికలు జరుగనున్న సంగతి తెలిసిందే. సీఎం వైఎస్ జగన్ సారధ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుండగా, టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నది. వైఎస్ జగన్ సోదరి వైఎస్ షర్మిల సారధ్యంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తున్నది.

